క్లుప్తంగా

విద్యుత్ లైన్‌మెన్‌ల ఫోన్ నంబర్ల మార్పు

సూర్యాపేట : సూర్యాపేట టౌన్- 1 పరిధిలోని విద్యుత్ లైన్‌మెన్‌ల ఫోన్ నంబర్లను మార్చినట్లు డివిజనల్ ఇంజనీర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఫోన్ నంబర్ల వివరాలను ఏరియా వారిగా తెలియజేశారు. ఫోన్ నంబర్లు.. జమ్మిగడ్డ 8712472984, పీఎస్‌ఆర్ సెంటర్ 8712 472983, 60 ఫీట్ రోడ్డు 8712472987, విద్యానగర్ 8712472985, వాణిజ్య భవన్ 8712473006, చర్చి కాంపౌండ్ 871247 2982, శ్రీరామ్‌నగర్ 871 2472980, భగత్ సింగ్ నగర్ 8712472986, ఇండస్ట్రియల్ 87124 72979, రాజీవ్ నగర్ 8712 472981. ఇకపై కొత్త నంబర్లను సంప్రదించాలని పట్టణ ప్రజలకు సూచించారు.

ప్లాస్టిక్ నివారణపై..


అవగాహన కల్పిస్తున్న ట్రస్ట్ సభ్యులు

సూర్యాపేట అర్బన్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా నం.2 ప్రభుత్వ పాఠశాలలో శిక్షణలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, తల్లాడ రామచంద్రయ్య, డా.శిరీష, డా. అలేఖ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

అర్వపల్లి : ఎస్సీ గురుకుల విద్యాలయంలో చదివి ఉపాధిలేని వారు ఇన్ఫోసిస్ సౌజన్యంతో నిర్వహించే వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జాజిరెడ్డిగూడెం ఎస్సీ గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ ఎం.అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 19 నుంచి 25 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థినులకు గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు బాలెంలలోని జాజిరెడ్డిగూడెం గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

జెన్నుసార్ ఆశయసాధనకు కృషి చేయాలి


నివాళులర్పిస్తున్న నాయకులు

నాగారం: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ప్రతిఘటన పోరాటయోధుడు జె.జనార్దన్(జెన్నుసార్) ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని న్యూడెమోక్రసీ నాయకుడు, మాజీ సర్పంచ్ యానాల సుధాకర్‌రెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ అన్నారు. గురువారం జెన్నుసార్ వర్ధంతి సందర్భంగా డి.కొత్తపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు యానాల సుధాకర్‌రెడ్డి, బయ్యం లింగయ్య, సంపేట కృష్ణమూర్తి, దందోలు ధనుంజయ్, గాడుదల శ్రీను, దిగోజు వీరాచారి, పడిశాల సంజీవ పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

ఆత్మకూర్(ఎస్) : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రంలో మొదటి రోజు తెలుగు, సంస్కృతం భాషల పరీక్షలు నిర్వహించారు. 61 మంది విద్యార్థులకు 57 మంది హాజరైనట్లు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ గుణగంటి వెంకటేశ్వర్లు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ హరికిషోర్‌శర్మ, ఆర్ఐ ప్రదీప్ రెడ్డి పరిశీలించారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈఓ బి.బాలునాయక్ అన్నారు. మండలంలోని పీఎస్, యూపీఎస్‌ల ఉపాధ్యాయులకు మూడవరోజు గురువారం నిర్వహించిన వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు వి.సైదులు, రమేష్, నాగరాజు, సృజన, శ్రీనివాస్‌గౌడ్, స్వరూపరాణి, వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన పెంకుటిల్లు


కూలిన పెంకుటిల్లు వద్ద బాధిత కుటుంబం

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటిలో వెలిశాల వెంకన్నకు చెందిన పెంకుటిల్లు బుధవారం కురిసిన వర్షానికి కూలిపోయింది. వెంకన్న కూలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో వర్షానికి పెంకుటిల్లు పూర్తిగా కూలిపోవడంతో బాధిత కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఆదుకోవాలని వెంకన్న కోరుతున్నాడు.

ఘనంగా హనుమాన్ జయంతి


తిరుమలగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు


పెన్‌పహాడ్ : ధర్మాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని శ్రీభక్తాంజనేయ ఆలయంలో గురువారం హనుమాన్ జయంతిని నిర్వహించారు. గురువారం తెల్లవారు జామున హనుమాన్ భక్త బృందంచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం గావించారు. ఉదయం పంచామృతాలతో విశేష అభిషేకం, తమలపాకుతలో ఆకుపూజ, నివేదన, విశేష అలంకరణ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకుడు దరూరి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్, లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్, రాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకులు మోరిశెట్టి శ్రీని వాస్, మాజీ కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, బైరూ శైలేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్ పాల్గొన్నారు.

శ్రీసంతోషిమాత ఆలయంలో..

హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా గురువారం పట్టణంలోని శ్రీసంతోషిమాత ఆలయంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో దేవాలయ అర్చకుడు బట్టారం వంశీకృష్ణ శర్మ, శ్రీసంతోషిమాత దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు సూకా వెంకటేశం గుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉపాధ్యక్షుడు బెలిదే అశోక్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో

పట్టణంలోని అలంకార్ సెంటర్‌లో శ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను కనులపండువగా నిర్వహించారు. ఈ


తాళ్లగడ్డ (సూర్యాపేట): పూజలో పాల్గొన్న మీలా మహదేవ్, కొప్పుల వేణారెడ్డి

సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో శ్రీరామ్ సేవా సమితి సభ్యులు తోట శ్యాం ప్రసాద్, కాసం జగన్, మహంకాళి రమేష్, మోరిశెట్టి శ్రీధర్, వీరవెల్లి విజయ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : హనుమాన్ జయంతిని భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత గ్రామం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, చేను శ్రీనివాస్, ధీన్‌దయాళ్, తాడిశెట్టి రమేష్, సోమయ్య పాల్గొన్నారు.

చివ్వెంల : ఉండ్రుగొండ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి నవకలశాభిషేకం, నాగవల్లి దళార్చన, హనుమాన్ చాలీసా పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీమాన్ అరుట్ల రవికుమార చార్యులు, అసునూరి అరవిందాచార్యులు, శ్రీమాన్ క్రిష్ణామాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ చకిలం క్రిష్ణకుమార్, బందకవి క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.


తాళ్లగడ్డ (సూర్యాపేట) : శ్రీసంతోషిమాత ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో, తిమ్మాపురంలోని సూర్యక్షేత్రం ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్ దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా 108 తమలపాకులతో నాగవెల్లి దళార్చన, పంచామృతాభిషేకం, హనుమాన్‌చాలీసా పారాయణం, సింధూరార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సూర్యక్షేత్రంలో సీతారాముల కల్యాణోత్సవం జరిపారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల, ధర్మాపురం, అనాజీపురం గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భక్తులు వేకువ జాము నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు.

నాగారం : పేరబోయినగూడెం, వర్ధమానుకోట గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, తీగుళ్ల ప్రశాంత్, మెట్టు శంకర్, మెట్టు ప్రవీన్, వీరాచారి, వల్లాల విజయ్‌కుమార్, కడారి మల్లేష్ పాల్గొన్నారు.


చివ్వెంల : ఉండ్రుగొండలో శ్రీఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


నాగారం : పేరబోయినగూడెంలోని భక్తాంజనేయ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


నూతనకల్ : మిర్యాలలో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

మొక్కల సంరక్షణతో మహిళలకు ఉపాధి


ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మహిళా పొదుపు సంఘాల సభ్యులు

సూర్యాపేట అర్బన్ : మొక్కల సంరక్షణ బాధ్యతల వల్ల మహిళలకు ఉపాధి లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలో అమృత్ 2.0లో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి చెరువు పక్కన మొక్కలు నాటించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉమెన్ ఫర్ ట్రీ గురించి మహిళలకు అవగాహన కల్పించారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు నాటిన మొక్కల సంరక్షణ, పర్యవేక్షణ బాధ్యతలను మహిళా పొదుపు సంఘాల సభ్యులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీఓ రాజారెడ్డి, టీఎంసీ శ్వేత, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, యాదగిరి, రంజిత్, శివ ప్రసాద్, వసీం పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమ నేత పర్సా సత్యనారాయణ


సూర్యాపేట అర్బన్ : నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట అర్బన్ : కార్మిక ఉద్యమ నేత, కార్మిక పక్షపాతి పర్సా సత్యనారాయణ అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పర్సా సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడారు. పర్సా సత్యనారాయణ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రానున్న రోజుల్లో ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సాయి కుమార్, శేఖర్, వెంకటరెడ్డి, నవీన్, మల్లయ్య పాల్గొన్నారు.

పర్సా, పెన్నా ఆశయ సాధనకు కృషి చేయాలి

పర్సా సత్యనారాయణ, పెన్నా అనంతరామ శర్మల ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం పర్స సత్యనారాయణ, పెన్నా అనంతరామ శర్మల వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్స సత్యనారాయణ, పెన్నా అనంతరామ శర్మ ఇద్దరూ సుదీర్ఘకాలం సీపీఎం రాష్ట్ర నాయకులుగా పనిచేశారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్మించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకట్ రెడ్డి, జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన రవి, మేకనబోయిన శేఖర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

గుండ్లసింగారం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు

నూతనకల్ : గుండ్లసింగారం గ్రామ శివారులోని బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.13కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై గుండ్లసింగారం వద్ద పాలేరు వాగుపై నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ప్రమాదస్థాయిలో ఉండటంతో నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు సిఫారస్ చేయగా రూ.13కోట్లు మంజూరు చేశారని, అలాగే బ్రిడ్జి నిర్మాణానికి జీఓ విడుదల చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలియజేశారు.

రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

చివ్వెంల : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల కోసం రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం చివ్వెంల మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఐలాపురం, జి.తిరుమలగిరి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఫార్మర్ ఐడీ ప్రాజెక్టులో భాగంగా రైతుకు 11 నంబర్లు గల యూనిక్ ఐడీని కేటాయించి, డిజిటల్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్డులో రైతుల వివరాలతోపాటు సాగు వివరాలు నమోదై ఉంటాయని, కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ కార్డు తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శైలజ, మానస, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బూటకపు ఎన్‌కౌంటర్‌పై నిరసన

సూర్యాపేట : ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ వద్ద సీపీఐ మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతోపాటు 27 మందిని కాల్చి చంపిన ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్లకు నిరసనగా గురువారం కొత్త బస్టాండ్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, పీఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి ఒంటికొమ్ము సంతోషి, ఐతరాజు పద్మ, టీయూసీఐ జిల్లా నాయకులు చిత్తలూరి లింగయ్య, పీఓడబ్ల్యూ నాయకులు పేర్ల మల్లమ్మ, గుండగాని రేణుక, పాల్వాయి అనసూయ, బొజ్జ ముత్తయ్య, పాల్వా యేసు తదితరులు పాల్గొన్నారు.

హత్యాకాండను వ్యతిరేకించాలి

సూర్యాపేట అర్బన్ : అడవులను కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోదీ సర్కార్ తలపెట్టిన ఆపరేషన్ కగార్ హత్యాకాండను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. గురువారం పట్టణంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐక్య


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ప్రజాసంఘాల వేదిక, రైతాంగ సమితి, బహుజన వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన నంబాల కేశవరావుతోపాటు 27 మంది మావోయిస్టులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎల్.భద్రయ్య, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : సీపీఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మంది బూటకపు ఎన్‌కౌంటర్‌పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డివిజన్ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. బూటకపు ఎన్‌కౌంటర్‌ను ఖండిస్తూ గురువారం తుమ్మలపెన్‌పహాడ్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగ య్య, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, ఉమేష్, కొరివి అంజయ్య, సాయిలు, చంద్రయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు ప్రభాకర్


సూర్యాపేట : మండారి ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ధర్మార్జున్

సూర్యాపేట : తెలంగాణ మలి దశ పోరాటంలో చురుకుగా పాల్గొన్న బహుజన విప్లవకారుడు మండారి ప్రభాకర్ సామాజిక, ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు అని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. తెలంగాణ జేఏసీ నాయకుడు మండారి ప్రభాకర్ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ జన సమితి కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కన్నె నాగరాజు, గట్ల రమాశంకర్, కిరణ్ కుమార్, కొంచెం చంద్రకాంత్, గోపి పాల్గొన్నారు.

ప్రభాకర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

అర్వపల్లి : బహుజన విప్లవోద్యమ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మండారి ప్రభాకర్ ఆశయసాధనకు కృషిచేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు, రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మండల కోఆర్డినేటర్ జీడి వీరస్వామి కోరారు. తిమ్మాపురం గ్రామంలో గురువారం మండారి ప్రభాకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ స్తూపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఆర్ఎం రాష్ట్ర కార్యదర్శి చామకూరి నర్సయ్య, ఏలియా, నాగేందర్, బాలరాజు, ఇజ్రాయెల్, సైదులు, రవీందర్, వెంకన్న, సంపత్, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం


వేడుకల్లో పాల్గొన్న కిషోర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

తిరుమలగిరి: గుండెపురి గ్రామంలో పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్, రాములు, సందీప్, శ్రీకాంత్, నర్సింహారెడ్డి, ఉపేందర్, వెంకన్న, సైదులు, లాలు, భిక్షం, నగేష్, జాని పాల్గొన్నారు.

వెలిశాలలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో గురువారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ, నూతన శివాలయం ప్రారంభోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, ఆలయ నిర్మాణ దాతలు బైరెడ్డి వీరారెడ్డి, మాజీ సర్పంచ్ బైరెడ్డి సోమిరెడ్డి, దూపాటి మల్లయ్య, మార్కెట్ డైరెక్టర్ చెరుకు వేణుగోపాలరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు దూపాటి అశోక్, మాజీ సర్పంచ్ ఎల్లంల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను భావితరాలకు తెలపాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

భానుపురి : మహనీయుల త్యాగాలను, చరిత్రను భావితరాలకు తెలపాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ కిషన్ నాయక్, డీటీడీఓ శంకర్, డీఎంహెచ్ఓ కోటాచలం, బీసీడబ్ల్యూఓ నరసింహారావు, మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, మత్స్యశాఖ అధికారి నాగుల నాయక్, డీవైఎస్ఓ రామచంద్ర రావు అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

సూర్యాపేటటౌన్ : కులవివక్ష నిర్మూలనకు, నిమ్న కులాలకు రిజర్వేషన్ కల్పించడానికి కృషి చేసిన వ్యక్తి


భానుపురి : భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

భాగ్యరెడ్డివర్మ అని ఎస్పీ నరసింహ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు నాగేశ్వర్‌రావు, జనార్దన్‌రెడ్డి, ఏఓ మంజు భార్గవి, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణరావు, ఆర్ఐ నరసింహ, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్ : దళిత వైతాళికుడు, గొప్ప సంఘ సంస్కర్త భాగ్య రెడ్డి వర్మ అని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో..

తిరుమలగిరి : భాగ్యరెడ్డి వర్మ జయంతిని తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ జాన్‌మహ్మద్ పాల్గొన్నారు.

మద్దిరాల : భాగ్యరెడ్డివర్మ జయంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ అమీన్‌సింగ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేట అర్బన్ : మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కమిషనర్ శ్రీనివాస్


తిరుమలగిరిలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ హరిప్రసాద్


మద్దిరాల : తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

ఆయిల్‌పామ్‌లో యాజమాన్య పద్ధతులపై అవగాహన

అర్వపల్లి : ఆయిల్‌పామ్ తోటలు సాగుచేసే రైతులు ప్రాథమిక దశలోనే సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చని పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ మేనేజర్ జె.హరీష్ చెప్పారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అడివెంలలోని రైతు మన్నెం సదాశివరెడ్డికి చెందిన ఆయిల్‌పామ్ తోటలో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయిల్‌పామ్ తోటల సాగుకు ఉద్యానశాఖ ద్వారా ప్రోత్సాహం అందుతుందని, రాయితీలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నేరెళ్ల సత్యం, ఫీల్డ్ సూపర్‌వైజర్ రంగు ముత్యంరాజు, రమేష్, రైతులు సంతోష్‌రెడ్డి, తిరుమల్‌రావు, అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, సుందర్‌రెడ్డి, ఉమాకర్‌రెడ్డి, సోమిరెడ్డి, కొండల్ రెడ్డి, లింగరాజు, మల్లయ్య, సోమయ్య, ప్రతాపరెడ్డి, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన


మాలిపురంలో తడిసిన ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ హరిప్రసాద్

తిరుమలగిరి : తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తహసీల్దార్ హరిప్రసాద్ తెలిపారు. గురువారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం, మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యం బస్తాలను ఆరబెట్టాలని సూచించారు. మిల్లర్లతో మాట్లాడి ధాన్యం బస్తాలను వెంట వెంటనే ఎగుమతి చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జాన్‌మహ్మద్, ఏపీఎం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కాంటాలను వేగవంతం చేయాలి

మద్దిరాల : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలను వేగవంతం చేయాలని తహసీల్దార్ అమీన్ సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని రామచంద్రపురం, రెడ్డిగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. వర్షాల దృష్ట్యా ధాన్యం ఎప్పటికప్పుడు కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత ఉన్న ప్రాంతాలలో ట్రాక్టర్లను ఉపయోగించుకోవాలని, వాటికి కూడా ప్రభుత్వం కిరాయిలు చెల్లిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మైసయ్య, సీసీ నాగార్జున్‌రెడ్డి, రమేష్, తారా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేతిరాత మెళకువలపై అవగాహన

సూర్యాపేట : పరీక్షల్లో, ఉద్యోగాల్లో రాణించేందుకు మంచి చేతి రాత కూడా ముఖ్యమని ప్రముఖ కార్టునిస్టు పల్లె మణిబాబు అన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలభవన్ ఉచిత వేసవి శిక్షణా శిబిరంలో విద్యార్థులకు చేతిరాతపై గురువారం మెళకువలు నేర్పించారు. ప్రతి ఒక్కరూ అక్షరాలను గుండ్రంగా రాయడం నేర్చుకోవాల ని అన్నారు. అనంతరం పల్లె మణిబాబుకు బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధకృష్ణ కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లలో జాప్యంతో నష్టం

తుంగతుర్తి : ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. నియోజకవర్గం కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలన్నారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారాయణ దాస్ నాగరాజు, గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు వేయాలి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి ఏరియా, కొత్త మాలకాలనీ, పాత ఎస్సీకాలనీల్లో వీధిలైట్లు వేయాలని ఆయా కాలనీల ప్రజలు గురువారం గ్రామంలో నిరసన తెలిపారు. మూడు నెలల నుంచి వీధిలైట్లు వెలగక అంధకారంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.